ಒಟ್ಟು ಪ್ರಶ್ನೆಗಳ ಸಂಖ್ಯೆ : 26 ] [ ಒಟ್ಟು ಮುದ್ರಿತ ಪುಟಗಳ ಸಂಖ್ಯೆ : 4

Total No. of Questions : 26 ] [ Total No. of Printed Pages : 4

**ಸಂಕೇತ ಸಂಖ್ಯೆ : 118-L (NS)**

**Code No. : 118-L (NS)**

# ಡಿ.ಇಡಿ. ಪ್ರಥಮ ವರ್ಷ

# D.Ed. FIRST YEAR

# ಕಲಿಕೆಯನ್ನು ಅನುಕೂಲಿಸುವುದು (ಕಿ.ಪ್ರಾ.ಶಾ.) — ಪರಿಸರ ಅಧ್ಯಯನ

# FACILITATING LEARNING ( LPS ) — ENVIRONMENTAL STUDIES

(ತೆಲುಗು ಭಾಷಾಂತರ)

(Telugu Versions)

**(ಹೊಸ ಪಠ್ಯವಸ್ತು)**

**(New Syllabus)**

ದಿನಾಂಕ : 15. 12. 2018 ]

Date : 15. 12. 2018 ]

ಸಮಯ : ಬೆಳಿಗ್ಗೆ 10.00 ರಿಂದ ಮಧ್ಯಾಹ್ನ 1.00 ರವರೆಗೆ ] [ ಗರಿಷ್ಠ ಅಂಕಗಳು : 60

Time : 10.00 A.M. to 1.00 P.M. ] [ Max. Marks : 60

*ಅಭ್ಯರ್ಥಿಯ ನೋಂದಣಿ ಸಂಖ್ಯೆ*

*Register Number of the Candidate*

**భాగము - I**

కింది ప్రతి ప్రశ్నకు నాలుగు పర్యాయ జవాబులివ్వడమైనది. ఏదేని సరైన ఒక జవాబును మాత్రం ఎన్నుకుని రాయండి. ప్రశ్నలన్నియూ తప్పనిసరి : 10 × 1 = 10

1. "అన్ని సజీవులు, వనరులు మరియు సంరక్షణా వ్యవస్థ" ఇది కింది వాటిలో ఏ పరిసరానికి సంబంధించినది

   (A) సామాజిక (B) రాజకీయ

   (C) సహజమైన (D) ఆర్థిక

2. కింది వాటిలో ఒక వ్యక్తియొక్క అభివృద్ధి మరియు ఎదుగుదలపై అంతగా పరిణామం చూపని అంశం ఏదనగా

   (A) విద్య (B) పేదరికం

   (C) ఆర్థికత (D) అన్వేషణ

3. 'మూర్త క్రియా దశ' పిల్లల అభ్యసనంలో ఒక దశ అని ప్రతిపాదించిన మనోవిజ్ఞాని

   (A) జీన్ పియాజె (B) పెస్టాలజి

   (C) జాన్ డూయి (D) రుడాల్ఫ్ స్పినర్

4. కింది వాటిలో ఏది పరిసర అధ్యయనపు అధ్యాపకులు పిల్లల్ని స్వాభావిక ప్రపంచానికి పరిచయించెడి ఉద్దేశాన్ని కలిగిలేదు

(A) పరికల్పనల లోతైన జ్ఞానాన్ని పంచడం

(B) జ్ఞానాన్ని ఇతర సన్నివేశాలకు అన్వయించుకోవడం

(C) పరిమితమైన దృష్టికోణం పెంపొందించడం

(D) జ్ఞానాన్ని భౌతిక మరియు సామాజిక పరిసరానికి సంబంధం కల్పించడం

5. కింది వాటిలో ఏ అంశం పరిసర అధ్యయన బోధనయొక్క ప్రముఖ ఉద్దేశంకాదు

(A) భౌతిక మరియు జైవిక పరిసరంలో సత్యాంశాన్ని తెలుపుట

(B) స్వాభావిక మరియు సామాజిక పరిసరపు పరికల్పనను పెంపొందించుట

(C) తత్వాలు మరియు ప్రక్రియల గురించి సరైన అవగాహన పెంపొందించుట

(D) సముదాయపు వివిధ వర్గాలలో తారతమ్యాన్ని పెంపొందించుట

6. కింది వాటిలో ఏది అనుభవాత్మక అభ్యసన అంశం కాదు ?

I. ప్రతిఫలనకు అవకాశం కల్పించుట

II. మరింత మరింత వివరాలను అందచేయుట

III. చైతన్యమతమైన అభ్యసనా వాతావరణాన్ని కల్పించుట

IV. అనుభవాలను ఏకంచేయుట

*వీటిలో :*

(A) II మాత్రమే సరైనది

(B) IV మాత్రమే సరైనది

(C) I మరియు III సరైనవి

(D) III మరియు IV సరైనవి

7. పరిసర అధ్యయనంలో నిజాంశాలను పిల్లలకు తెల్పుటకు ఈ కింది ఉదాహరణను ఉపయోగించవచ్చును

(A) జీర్ణక్రియకు సంబంధించి వీడియో చిత్ర ప్రదర్శన

(B) ప్రాణుల వర్గీకరణ యొక్క వీడియో చిత్ర ప్రదర్శన

(C) కాలుష్యానికి కారణమైన గృహ కృత్యాల గురించిన దత్తాంశం సేకరణ

(D) మానవ హృదయ కార్యనిర్వహణ గూర్చిన చిత్రం గీయడం

8. పరిసర అధ్యయన ఉపాధ్యాయుడొకరు పిల్లల్ని దగ్గర్లోని చెక్కెర పరిశ్రమను తిలకించడానికి తీసుకెళ్ళాడు. ఇటువంటి సందర్భంలో కింది ఏ విధానం పిల్లల్ని మూల్యాంకనం చేయుటకు సరైన విధానం

(A) లిఖిత పరీక్షలు

(B) ప్రశ్నకోడి

(C) నిర్ధారక పరీక్షలు

(D) చూసిన వస్తువుల చెక్‌లిస్ట్

9. కింది వాటిలో ఏది ప్రాథమిక అజైవిక పదార్థం

(A) బొగ్గు

(B) డీసిలు

(C) నీరు

(D) పెట్రోలు

10. విహారయాత్ర సందర్భంలో కింది ఏ విషయమె పిల్లలకు అవకాశం కల్పించరాదు

(A) స్పర్శించుటకు / తాకుటకు

(B) పిల్లలు తమలో తామే మాట్లాడుకోడానికి

(C) నమూనాలను సంగ్రహించుటకు

(D) వ్యాసం రాయుటకు

## భాగము - II

కింది ఏవేని ఐదు ప్రశ్నలకు జవాబును క్లుప్తంగా అరపేజీకి మించకుండ రాయండి : 5 × 2 = 10

11. భావనాత్మక మరియు సామాజిక క్షేత్రాల నడుమ తేడాలేమిటి ?

12. పరిసర అధ్యయన అభ్యసనంలో *రెండు* ప్రముఖ అభ్యసనాంశాలను రాయండి.

13. పరిసరపు తాత్విక సిద్ధాంత అంశాలు శిశువునెట్లు ప్రభావితం చేయునో వివరించండి.

14. సజీవులకు ఆవాస స్థానపు *రెండు* ప్రాముఖ్యతలను తెల్పండి.

15. పరిసర అధ్యయనాన్ని కింది స్థాయి ప్రాథమిక విద్యలో చేర్చడానికి *రెండు* కారణాలు తెల్పండి.

16. IV వ తరగతి విద్యార్థులలో 'జాతీయ పండుగలు' అనుభావనను పెంపొందించడానికి ? రెండు కృత్యాలను తెల్పండి.

17. పరిసర అధ్యయన బోధనాభ్యాస ప్రక్రియలో 'సందర్భోచితం' విధానం యొక్క *రెండు* ప్రయోజనాలను తెల్పండి.

18. ప్రాథమిక పాఠశాల విద్యార్థులలో 'అడవుల సంరక్షణ' అను పరికల్పనద్వారా పెంపొందింపదగు *రెండు* విలువలను తెల్పండి.

## భాగము - III

కింది ప్రతి ప్రశ్నకు పర్యాయ ప్రశ్న ఇవ్వడమైనది వాటిలో (a) లేదా (b) లలో ఒకదానికి మాత్రం జవాబు రాయండి. జవాబు ఒక పేజీకి మించరాదు : 8 × 5 = 40

19. a) శిశువు ఎదుగుదలపై పరిణామం చూపెడి పరిసరంలోని ఏవేని ఐదు అంశాలను వివరించండి.

*లేదా*

b) చిరుప్రాయపు విద్యార్థి యొక్క ఐదు లక్షణాలను సంక్షిప్తంగా వివరించండి.

20. a) జాతీయ పాఠ్యక్రమ ప్రణాళిక ( NCF ) చట్రం 2005 ఆధారంగా III నుండి V వ తరగతి NCERT పాఠ్యాంశాలలోని పరిసర అధ్యయనపు ఐదు ఉద్దేశాలను పట్టీచేయండి.

*లేదా*

b) పరిసర అధ్యయనం ఏవిధంగా ఒక సమ్మిళిత అధ్యయన క్షేత్రంగా గలదు ? వివరించండి.

21. a) అనుభవాత్మక అభ్యసనం యొక్క ఏవేని పది ప్రయోజనాలను పట్టీచేయండి.

లేదా

b) పరిసర అధ్యయనపు విషయాంశాల సమ్మేళనం యొక్క ఐదు ప్రయోజనాలను పట్టీచేసి, ఒకదానిని వివరించండి.

22. a) జాతీయ పాఠ్యాంశ చట్రం ( NCF ) - 2005 యొక్క ఐదు మార్గదర్శక సూత్రాలను తెల్పండి. వీటిని ప్రస్తుత పరిసర అధ్యయన తరగతిలో ఎలా పొందు పరిచారు ? మూల్యాంకనం చేయండి.

లేదా

b) పిల్లల్లో పరిసర స్నేహి మనోభావనను పెంపొందించడానికి అవసరమగు ఐదు ముఖ్యాంశాలను రాసి, ముల్యాంకనం చేయండి.

23. a) పాఠశాల పరిసరాన్ని సర్వేచేయుటకు ఉపయోగించదగు ఐదు అంశాలను రాసి, వివరించండి.

లేదా

b) వ్యర్థ పదార్థాలను ఉపయోగించి చేనేవస్తువులను తయారుచేయు పరికల్పనను పెంపొందించుటకు మీరు చేపట్టదగు ఐదు కార్యక్రమాలను తెల్పండి.

24. a) ప్రాథమిక పాఠశాల దశలో పరిసర అధ్యయనపు అభ్యసనలో 'కథ పద్ధతి' సరెనది. విశ్లేషించండి.

లేదా

b) పరిసర అధ్యయనం బోధనలో 'గ్రామీణ సముదాయం' పాఠాన్ని వివిధ సందర్భాలలో ఎలా నిర్వహించవచ్చునో వివరించండి.

25. a) ప్రాథమిక స్థాయి తరగతులలో పరిసర అధ్యయనం బోధనలో ఉపయోగించదగు ఐదు స్వాభావిక / సహజ సంపన్మూలాలను గూర్చి చర్చించండి.

లేదా

b) అంటు రోగాలు అను పరికల్పనను పెంపొందించుటకు స్థానిక సంపన్మూలాలను ఎలా ఉపయోగించుకోవచ్చునో చర్చించండి.

26. a) మీరొక ప్రాథమిక పాఠశాలా ఉపాధ్యాయులుగా బడితోటను నిర్వహించుటకు చేపట్టదగు కృత్యాలను పట్టీచేయండి.

లేదా

b) 'జీవుల ప్రపంచం' అను విషయాన్ని నేర్పుటకు పరిసర సంపన్మూల / వనరుల మూలను మీరెలా ఏర్పాటు చేయగలరు ?